తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

శనివారం

04 ఏప్రిల్ 2026

పేజీలు : 8



## భక్త జన సంద్రమైన కొండగట్టు

### చల్లంగా చూడు మల్లొస్తాం అంజన్న

**మల్యాల ఏప్రిల్ 3 (జనంసాక్షి)**

తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఏప్రిల్ 1వ తేదీ బుధవారం నుండి నుండి ఏప్రిల్ 3 తేది శుక్రవారం వరకు శ్రీ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి,కోరికలను తీర్చే కొంగుబంగారమైన అంజన్నను తమ శక్తి కొలది భక్తితో కొలిచి పాదయాత్రలతో వాహనాలతో కొండగట్టు చేరుకొని మొక్కులు చెల్లించి తమ ఇష్ట దైవాన్ని దర్శించుకుని చల్లంగా చూడు అంజన్న మల్లుస్తామంటూ దీక్షా స్వాములు భక్తులు తిరిగి ప్రయాణమయ్యారు.

**భక్తజనసంద్రమైన కొండగట్టు**

చిన్న జయంతి ఉత్సవాలకు రాష్ట్రంలోని నలుమూలనంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఉత్సవాలకు భారీ ఎత్తున దీక్షాసములు భక్తులు తరలి రావడంతో ఆలయ పరిసరాలు కొండంత భక్త జన సందోహంతో కిటకిట లాడింది. ఎండవేడికి మధ్యాహ్నం సమయంలో భక్తుల తాకిడి తక్కువగా ఉన్న సాయంత్రం మిగతా 4లో

### త్యాగానికి ప్రతీక ఏసు క్రీస్తు మరణం

## ఆరోజే గుడ్ ఫ్రైడే



**ఎలిగేడు,ఏప్రిల్ 03(జనంసాక్షి) :**

ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పండుగ తరువాత అత్యంత పవిత్రమైన,ఆధ్యాత్మిక చింతనకు ప్రాధాన్యత కలిగిన పండుగ రోజుల్లో గుడ్ ఫ్రైడే ఒకటి. క్రైస్తవులు లోక రక్షకుడిగా పూజించే యేసుక్రీస్తు మానవాళి పాపాల కోసం తన ప్రాణాలనే అర్పించిన రోజును గుర్తు చేసుకుంటూ ఈ గుడ్ ఫ్రైడే పండుగను జరుపుకుంటారు. ఇది క్యాలెండర్ లో ఒక తేదీ మాత్రమే కాదు.ప్రతి విశ్వాసి గుండెలో కరుణ, త్యాగం,క్షమాగుణానికి ఒక గొప్ప ఉదాహరణగా నిలుస్తుంది. ఆ శుక్రవారము ప్రపంచం చీకటిగా మారిన వేళ జరిగిన విషాదకర సంఘటనలను గుర్తు చేసుకుంటూ, భక్తితో చేసే ప్రార్థనలు ఆధ్యాత్మిక ప్రయాణంలో ఒక మైలు రాయి లాంటి అనుభూతిని కలిగిస్తాయి.ఆయన తిరిగి వస్తాడనే నమ్మకం పాత ఆంగ్లములో 'గుడ్ అంటే' పవిత్రమైన, దైవికమైన అని అర్థం.యేసుక్రీస్తు మరణం ద్వారా మానవాళికి విముక్తి లభించిందని, ఆయన తిరిగి వస్తాడని చాలా మంది నమ్ముతారు. అందుకే దీనిని పవిత్రమైన శుక్రవారముగా భావిస్తారు.క్రైస్తవులు ఈ గుడ్ ఫ్రైడే ను పండుగగా కాకుండా, ఉపవాసాలతో దుఃఖించే రోజుగా జరుపుకుంటూ చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు జరుపుకుంటారు. 40 రోజులుగా చేసిన ఉపవాసాలు గుడ్ ఫ్రైడే రోజున సాయంత్రం 3 గంటలకు నిర్వహించే ప్రత్యేక ప్రార్థనల అనంతరం విరమిస్తారు.

### మార్చురీ వద్ద మంచినీళ్లు కరువు

• కలెక్టర్ స్పందించేనా...

వార్తా లోపలి పేజీలో



## నల్ల మనోహర్ రెడ్డికి ఘన సన్మానం

**సుల్తానాబాద్,ఏప్రిల్ 03(జనంసాక్షి) :** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన నల్ల మనోహర్ రెడ్డిని శుక్రవారం బిజెపి మున్సిపల్ ప్రధాన కార్యదర్శి కందునూరి కుమార్ తో పాటు పలువురు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఘనంగా శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా కందునూరి కుమార్ మాట్లాడుతూ, రానున్న రోజులలో నల్ల మనోహర్ రెడ్డి రాజకీయ రంగంలో ఉన్నత పదవులను పొందాలని కోరారు.



## సమాజ సేవలో దుదిళ్ళ శ్రీపాద రావు పాత్ర చిరస్మరణీయం : కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- దుదిళ్ళ శ్రీపాదరావు 27వ వర్ధంతి సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరం
- పేదలకు ఉచిత కంటి పరీక్షలు శస్త్ర చికిత్సలు అందించిన పుష్పగిరి ఆసుపత్రి
- ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి/ముత్తారం,ఏప్రిల్ 03(జనంసాక్షి) :**

సమాజ సేవలో దుదిళ్ళ శ్రీపాద రావు పాత్ర చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శుక్రవారం దుద్దిళ్ళ శ్రీపాదరావు 27వ వర్ధంతి సందర్భంగా ముత్తారం మండలంలోని పుష్పగిరి ఆసుపత్రి ఆధ్వర్యంలో పేద ప్రజల కోసం ఉచిత కంటి వైద్య శిబిరం, కంటి శస్త్రచికిత్స కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన ధన్వాడలో పుట్టి శాసనసభ స్పీకర్ స్థాయికి ఎదిగిన మహనీయులు దుద్దిళ్ళ శ్రీపాదరావు అని పేర్కొన్నారు.న్యాయవాదిగా వృత్తి కొనసాగిస్తున్న సమయంలో ప్రజల ఆకాంక్షల మేరకు రాజకీయాల్లోకి వచ్చి, సర్పంచ్ స్థాయి నుంచి శాసనసభ స్పీకర్ స్థాయికి ప్రజల ఆశీర్వాదంతో ఎదిగారని తెలిపారు. నమ్ముకున్న సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న వ్యక్తి శ్రీపాదరావు అని కొనియాడారు. అలాగే మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలు నిర్వహించడం ద్వారా వారి జీవితంలోని ముఖ్యాంశాల నుంచి వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన పాఠాలను నేర్చుకోవచ్చని అన్నారు.శ్రీపాదరావు చూపిన మార్గంలోనే వారి కుటుంబ సభ్యులు అనేక సేవా కార్యక్రమాలు కొనసాగించడం అభినందనీయమని పేర్కొన్నారు.పేదలకు ఉచిత వైద్య సేవలు అందించడం ఎంతో గొప్ప కార్యక్రమమని కలెక్టర్ తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కంటి పరీక్ష చేయించుకున్నారు.ఈ శిబిరంలో వైద్యులు ఆధునిక పరికరాలతో కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు చేశారని, ఈ సేవల వల్ల అనేక మంది పేద ప్రజలు లబ్ధి పొందినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టి పీ సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శీను బాబు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, గ్రామస్థులు, తదితరులు,పాల్గొన్నారు.



# బ్లాక్ ఫిల్మ్ వాహనాలపై ప్రత్యేక డ్రైవ్



**కరీంనగర్ క్రైమ్ ఏప్రిల్ 3 ( జనం సాక్షి)**కరీంనగర్‌లో ట్రాఫిక్ నియమాల అమలును కట్టుదిట్టం చేసే దిశగా ట్రాఫిక్ ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో బ్లాక్ ఫిల్మ్ (టింటెడ్ గ్లాస్) వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నగరం లోని పలు ప్రధాన రహదా రులు, జంక్షన్ల వద్ద తనిఖీలు చేపట్టి నిబంధనలకు విరు ద్ధంగా బ్లాక్ ఫిల్మ్ ఉపయోగిస్తున్న వాహ నాలను గుర్తించారు.తనిఖీలలో భాగంగా బ్లాక్ ఫిల్మ్ ఉన్న కార్లను ఆపి, వెంటనే ఫిల్మ్ తొలగింపజేసి వాహనదారులకు జరిమానాలు విధించారు. రహదారి భద్రత దృష్ట్యా టింటెడ్ గ్లాస్ వాడకం నిషేధించబడిందని, ఇది ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉన్నందున కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.అదేవిధంగా, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, చట్టవిరుద్ధ మార్పులు చేయకుండా ఉండాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రత్యేక డ్రైవ్‌లు కొనసాగుతాయని పేర్కొన్నారు.ఈ డ్రైవ్‌లో ట్రాఫిక్ ఎస్సై లు శ్రీకాంత్, హనుమం తరావు,సిబ్బంది పాల్గొని తనిఖీలు నిర్వహించారు.

# పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య




**నిజామాబాద్ సిటీ ఏప్రిల్ 03 జనం సాక్షి :** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతిని పురస్క రించుకుని నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లోని ప్రధాన సమావేశ మందిరంలో శుక్రవారం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. జ్యోతి ప్రజ్వలన చేసి, దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రభావశీలిగా నిలిచారని కొనియాడారు. ఆనాటి దేశముఖ్ ల అసంబద్ధ పాలనకు వ్యతిరేకంగా అత్యంత ధైర్య సాహసాలతో పోరాటం జరిపారని గుర్తు చేశారు. కొమురయ్య పోరాట స్ఫూర్తితో తెలంగాణాలో అనేక ప్రజాస్వామిక ఉద్యమాలు జరిగాయని, ఈ ఉద్యమాలకు దొడ్డి కొమురయ్య పోరు పటిమ ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. మహనీయుల కృషిని స్మరించుకునేందుకు, నేటి తరం వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలనే ఆకాంక్షతో ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు. మహనీయులు చూపిన బాటలో నడుస్తూ, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడడమే మనం వారికి అందించే నిజమైన నివాళి అని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అభివృద్ధి అధికారి నర్సయ్య, వివిధ సంఘాల నాయకులు లక్ష్మణ్, దేవన్న, షేక్ హుస్సేన్, బంగారు సాయిలు, నరాల సుధాకర్, రాజేశ్వర్, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య

**మంథని, (జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలకేంద్రంలోని గోకుల్ నగర్ కురుమ సంఘం భవనంలో శుక్రవారం దొడ్డి కొమురయ్య గారి జయంతి సందర్భంగా కమాన్ పూర్ కురుమ సంఘం ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం నాయకులు మాట్లాడుతూ.. భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక కొమురయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షులు గోపు మహేందర్ కురుమ, ఉపాధ్యక్షులు నరిగే శంకర్ కురుమ, స్థానిక 3వ వార్డ్ మెంబర్ గొట్టె సరిత-సంపత్ కురుమ, కురుమ సంఘం కార్యవర్గ సభ్యులు నరిగే చంద్రయ్య కురుమ, కంచు పోషాలు కురుమ, కోరే ఐలయ్య కురుమ, కురుమ సంఘం నాయకులు కొమ్ము చేరాలు కురుమ, కొమ్ము కుమారస్వామి కురుమ, గోపు పర్వతాలు కురుమ, గోపు చిన్న మల్లేష్, కొమ్ము శ్రీనివాస్ కురుమ, తూండ్ల శ్రీనివాస్ కురుమ, గొట్టె మల్లేష్ కురుమ, దయ్యాల కుమార్ కురుమ, తూండ్ల లక్ష్మణ్ కురుమ, దయ్యాల రమేష్ కురుమ, నరిగే దయ్యాల రాజు (మున్నా) కురుమ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ముత్తారంలో ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన

- శ్రీపాద రావు సేవలను స్మరిచ్చుకుంటూ అనేక సేవా కార్యక్రమం కొనసాగిస్తాం
- టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు

**ముత్తారం ఏప్రిల్ 03(జనంసాక్షి)**తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు తండ్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ స్పీకర్ శ్రీపాద రావు 27వ వర్ధంతి పురస్కరించుకొని మంత్రి వ్యక్తిగత సహచరుడు మహేందర్ నాథ్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ముత్తారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం అధ్యక్షతన శ్రీపాద ట్రస్ట్ ద్వారా హైదరాబాద్ పుష్పగిరి కంటి ఆసుపత్రి వారి సహకారంతో జరిగిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.జూనియర్ కళాశాలలో ఉచిత వైద్య శిబిరంలో పుష్పగిరి కంటి వైద్య బృందంతో కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా పెద్దపెల్లి కలెక్టర్ కోయా శ్రీహర్ష శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ టిపిసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు కలసి పాల్గొని ప్రారంభించారు.మొదటి రోజులో భాగంగా ముత్తారం,కేషన్ పల్లి,ధర్యాపూర్, హరిపురం,పోతారం,మైదంబండ, మచ్చుపేట ,లక్కారం గ్రామాలకు సంబంధిన ప్రజలకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు.పుష్పగిరి కంటి ఆసుపత్రి వైద్య నిపుణులు ప్రజలకు వైద్య సేవలను అందించారు.ఈ వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్,టిపిసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు కలసి కళాశాల ప్రత్యేక గదిలో ఏర్పాటు చేసిన వైద్య పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు.వైద్య శిబిరానికి వచ్చిన వారికి భోజన వసతి కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన ధన్వాడలో పుట్టి శాసనసభ స్పీకర్ స్థాయికి ఎదిగిన మహనీయులు దుద్దిళ్ళ శ్రీపాదరావు అని పేర్కొన్నారు. న్యాయవాదిగా వృత్తి కొనసాగిస్తున్న సమయంలో ప్రజల ఆకాంక్షల మేరకు రాజకీయాల్లోకి వచ్చి,సర్పంచ్ స్థాయి నుంచి శాసనసభ స్పీకర్ స్థాయికి ప్రజల ఆశీర్వాదంతో ఎదిగారని తెలిపారు.నమ్ముకున్న సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న వ్యక్తి శ్రీపాదరావు అని కొనియాడారు.అలాగే మహనీయుల జయంతి,వర్ధంతి వేడుకలు నిర్వహించడం ద్వారా వారి జీవితంలోని ముఖ్యాంశాల నుంచి వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన పాఠాలను నేర్చుకోవచ్చని అన్నారు.శ్రీపాదరావు చూపిన మార్గంలోనే వారి కుటుంబ సభ్యులు అనేక సేవా కార్యక్రమాలు కొనసాగించడం అభినందనీయమని పేర్కొన్నారు.పేదలకు ఉచిత వైద్య సేవలు అందించడం ఎంతో గొప్ప కార్యక్రమమని కలెక్టర్ తెలిపారు .అనంతరం టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీను బాబు మాట్లాడుతూశ్రీపాద రావు సేవలను స్మరించుకుంటూ



ఆయన ఆశయాలను కొనసాగించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని మంథని నియోజకవర్గ పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా నిర్వహించేందుకు తాము కట్టుబడి ఉన్నామని అన్నారు.కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు.కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకున్న ప్రజలకు ఈ నెల13 వ తేదీన శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా తెలంగాణ ఐటి శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు చేతుల మీదుగా శ్రీ వెంకటలక్ష్మి గార్డెన్స్ లో కంటి అద్దాలు అందజేయడం జరుగుతుందని అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ డిసిపి భూక్యా రాంరెడ్డి,ఏసిపి మాడత రమేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్,ముత్తారం మాజీ జడ్పిటిసి నాగినేని జగన్ మోహన్ రావు,కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు,వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, మహిళ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు గోవిందుల పద్మ, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు వాజీద్ పాషా,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాధం శ్రీనివాస్, బిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి,సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు బియ్యని శివకుమార్,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు తాళ్ళపెల్లి కుమార్,చంద్రమౌళి,ఎంపీడివో సురేష్,మండల వైద్యాధికారి అమరేందర్ రావు,గ్రామ సర్పంచ్లు మెంగని సమత తిరుపతి,అన్నపూర్ణ ఉపేందర్, పెగడ తిరుమల కుమార్,రాపెల్లి రాజయ్య,ముత్తారం,బేగంపేట్, గద్దల పల్లి వైద్య సిబ్బంది,సిహెచ్ ఓ లలిత, పిహెచ్ఎన్ గ్రేసీమని,సూపవైజర్ రమాదేవి,హెచ్ ఏ శ్రీనివాస్, ఎం. శ్రీనివాస్,ఎంఎల్ హెచ్ పి దీప్తి,లావణ్య,ఏఎన్ఎం లు దుర్గ,కళావతి,సునీత, రమాదేవి ,స్రవంతి,శృతి,ల్యాబ్ అసిస్టెంట్ రహేమాన్,ఎం ఎల్ హెచ్పి లు స్రవంతి, అనూష,స్రవంతి, శశికళ,జ్యోతి,లీలా,సునీత,బి.స్వప్న, రాజేశ్వరి,మాధవి,తిరుమల, స్వరూప,రూప,దేవేందర్,తోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మహిళ కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు,వార్డు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ చిత్రపటానికి బీజేపీ నాయకుల పాలాభిషేకం



**మంథని, (జనంసాక్షి ) :** తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనుల నిర్వాహణ కోసం నిధులు మంజూరు చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు మోడీ చిత్ర పటానికి బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. మంథని నియోజకవర్గ ఇన్చార్జి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా బీజేపీ నాయకులు మాట్లాడు తూ... ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రంలోని 12,600 గ్రామపంచాయతీలకు 2,297 కోట్లు రూపాయలు విడుదల చేసి గ్రామ పంచాయతీ అభివృద్ధికి నిధులను కేటాయించడం జరిగిందన్నారు. ఈ నిధులతో గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు, వీధి దీపాలు ఏర్పాటు, సిసి రోడ్లు పలు గ్రామ అభివృద్ధి పనులకు కేంద్రం నిధులు కేటాయించడం జరిగిందన్నారు. రెండు సంవత్సరాలు గడుస్తున్నరాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడం శోచనీయం ఇపటికైనా రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ నుండి స్థానిక సంస్థలకు నిధులు కేటాయించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని బిజెపి మండల శాఖ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కొయ్యడ సతీష్ యాదవ్, పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము, సీనియర్ నాయకులు మట్ట శంకర్, మాజీ బీజేపీ మండల అధ్యక్షులు జంగాపల్లి అజయ్, బీజేవైఎం మండల అధ్యక్షులు మల్లారపు అరుణ్ కుమార్, నాయకులు బర్ల సదానందం, పెద్దపెల్లి సతీష్, సమ్మయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.


# తహసీల్దార్ లక్ష్మి నరసింహా రావు మర్యాదపూర్వక భేటీ



**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 3 ( జనం సాక్షి)** కరీంనగర్ రూరల్ మండల తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన లక్ష్మి నరసింహా రావు శుక్రవారం మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా స్థానిక ప్రజల సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేస్తానని తహసీల్దార్ తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌కు లక్ష్మి నరసింహా రావు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు పరస్పరం ప్రాంత అభివృద్ధి, ప్రజా సమస్యలు, పరిపాలనలో మెరుగులు వంటి అంశాలపై చర్చించారు.

# త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే.. చరిత్ర, ప్రాముఖ్యత ఇదే



**ముస్తాబాద్ ఏప్రిల్ 03 (జనం సాక్షి)**క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పండుగ తర్వాత అత్యంత పవిత్రమైన, ఆధ్యాత్మిక చింతనకు ప్రాధాన్యత కలిగిన రోజుల్లో గుడ్ ఫ్రైడే ఒకటి. లోక రక్షకుడిగా భావించే యేసుక్రీస్తు మానవాళి పాపాల కోసం తన ప్రాణాలనే అర్పించిన రోజును గుర్తు చేసుకుంటూ ఈ పండుగను జరుపుకుంటారు.ఇది క్యాలెండర్లో ఒక తేదీ మాత్రమే కాదు. ప్రతి విశ్వాసి గుండెలో కరుణ, త్యాగం, క్షమాగుణానికి ఒక గొప్ప ఉదాహరణగా నిలుస్తుంది. ఆ శుక్రవారం ప్రపంచం చీకటిగా మారిన వేళ జరిగిన విషాదకర సంఘటనలను గుర్తు చేసుకుంటూ, భక్తితో చేసే ప్రార్థనలు ఆధ్యాత్మిక ప్రయాణంలో ఒక మైలురాయిలాంటి అనుభూతిని కలిగిస్తాయి.ఈ సంవత్సరం, అంటే 2026లో, గుడ్ ఫ్రైడే ఏప్రిల్ 3వ తేదీన వస్తుంది. చంద్రుడి కదలికలు, వసంతకాలంలో సంభవించే విషువత్తు ఆధారంగా ప్రతి సంవత్సరం ఈ తేదీ మారుతూ ఉంటుంది. ఈ రోజును 'గుడ్ ఫ్రైడే' అని ఎందుకు పిలుస్తారో తెలుసుకోవడం ఆసక్తికరంగా ఉంటుంది.ఆయన తిరిగి వస్తాడనే నమ్మకంపాత ఆంగ్లంలో 'గుడ్' అంటేపవిత్రమైన' లేదా 'దైవికమైన' అని అర్థం. యేసుక్రీస్తు మరణం ద్వారా మానవాళికి విముక్తి లభించిందని, ఆయన తిరిగి వస్తాడని చాలామంది నమ్ముతారు. అందుకే దీనిని పవిత్రమైన శుక్రవారంగా భావిస్తారు. మొదటి శతాబ్దంలో రోమన్ల పాలనలో ఉన్న యూదయ ప్రాంతంలో ఈ చారిత్రక సంఘటన జరిగింది. బైబిల్ ప్రకారం. రోమన్ గవర్నర్ పొంతి పిలాతు తీర్పు మేరకు యేసుక్రీస్తును గొల్గొథా కొండపై సిలువ వేశారు. ఆ కాలంలోని క్రైస్తవులు దీనిని పండుగగా కాకుండా, ఉపవాసాలతో దుఃఖించేరోజుగాజరుపుకునేవారు.ఏడు మాటలను గుర్తు చేసుకుంటూ.ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులు ఈ రోజును చాలా నిశ్శబ్దంగా, ప్రార్థనలతో గడుపుతారు. చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు జరుగుతాయి. క్రీస్తు సిలువపై పలికిన ఏడు మాటలను గుర్తు చేసుకుంటూ భక్తులు కన్నీళ్లతో ప్రార్థిస్తారు. ఈ రోజు ఉపవాసం ఉండటం, ఆర్భాటాలకు దూరంగా ఉండటం ఒక ఆనవాయితీగా వస్తోంది.నిజానికి గుడ్ ఫ్రైడేతోనే అంతా అయిపోలేదు. ఈ త్యాగం వెనుక మూడు రోజుల తర్వాత ఆదివారం వచ్చే ఈస్టర్ ఉంటుంది. ఇది మరణంపై విజయం సాధించిన రోజుకు సూచనగా నిలుస్తుంది. అందుకే ఈ శుక్రవారం నాటి బాధలో కూడా ఒక ఆశ కనిపిస్తుంది. రోమన్ సామ్రాజ్యం విధించిన మరణ శిక్షను యేసుక్రీస్తు మౌనంగా భరించడం వెనుక ఉన్న కరుణ, సహనం నేటి తరానికి ఆదర్శం కావాలని పెద్దలు చెబుతుంటారు.క్రైస్తవ మతంలో 'పరిశుద్ధ వారం'లో ఈ రోజు ఒక ముఖ్యమైన ఘట్టం. అనేక దేశాలలో ఈ రోజును ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటిస్తారు.. ప్రజలు తమ ఆధ్యాత్మిక చింతనలో గడపడానికి అవకాశం కల్పిస్తారు. క్షమించాలనే గొప్ప సందేశాన్ని ఈ పవిత్ర శుక్రవారం మనకు తెలియజేస్తుంది. యేసు క్రీస్తు చూపిన ప్రేమ, త్యాగం, క్షమాగుణం అనే గొప్ప విలువలను ఈ రోజు మనకు గుర్తు చేస్తుంది. ఆయన బోధనలను ఆచరించడానికి, ఆయన అడుగుజాడల్లో నడవడానికి ఈ రోజు ఒక అవకాశం.

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 3 (జనం సాక్షి)**బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్లో దొడ్డి కొమురయ్య జయంతి శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మధు మోహన్ దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ,దొడ్డి కొమురయ్య తెలంగాణ తొలి అమర వీరుడని, రెండు పదుల వయసు నిండకుండానే భూమి కోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల కోసం రైతాంగ పోరాటం చేసి అమరుడైన మహా వీరుడని తెలిపారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన ధైర్యసాహసాలు మరియు సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.అలాగే బహుజన సంఘాల నాయకులు, కుర్మ సంఘం నాయకులు కూడా తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సహాయ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్, బహుజన సంఘాల నాయకులు కొత్తపల్లి మల్లయ్య, శివరాములు, గణేష్ నాయక్, విఠల్, నాగరాజు, కుర్మ సంఘం నాయకులు భూమయ్య, సంజీవ్ స్వామి, అశ్వక్, నరేష్, స్వప్నజిల్లా అధికారులు, పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలే లక్ష్యం



**ముస్తాబాద్ ఏప్రిల్ 03 (జనం సాక్షి)**ఎస్ఈ బి . బిక్షపతి ఆదేశాల మేరకు గంభీరావుపేట మండల ంలోని, ముస్తాబాద్ సెక్షన్ కార్యాల యంలో శుక్రవారం విద్యుత్ ఉద్యో గులు, ఓ ఎం సిబ్బందితో వేసవి కార్యాచరణ, వ్యవసాయ సర్వీసుల మంజూరు, విద్యుత్ భద్రతపై సిరిసిల్ల డివిజన్ ఇంజనీర్ అంజయ్య సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డివిజన్ ఇంజనీర్ అంజయ్య మాట్లాడుతూ, వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సేవలు అందించడం సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా వేసవి కాలంలో లోడ్ పెరుగు దలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.ట్రాన్స్ఫార్మర్ల సామ ర్థ్యాన్ని పెంచడం, ప్రమాదభరితంగా ఉన్న లైన్లను గుర్తించి మరమ్మతులు చేయడం, వంగిన విద్యుత్ స్తంభాలను తక్షణమే మార్చడం వంటి చర్యలను వేగవంతం చేయాలని ఆదేశిం చారు.క్షేత్రస్థాయిలో పనులు నిర్వహించే ప్రతి ఉద్యోగి భద్రతా నిబంధనలు కచ్చితంగా పాటించాలని, హెల్మెట్, హ్యాండ్ గ్లౌజ్, ఎర్త్ రాడ్ వంటి భద్రతా పరికరాలు లేకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ పనులు చేయరాదని స్పష్టం చేశారు.అదేవిధంగా గ్రామీణ వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఏ జి ఎల్, పెండింగ్లో ఉన్న సేవలను త్వరితగతిన విడుదల చేయడానికి అవసం ౹మైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గంభీరావుపేట ఏ.డి.ఈ శ్రీని వాస్ , ముస్తాబాద్ ఏ.ఈ విష్ణు తేజ , ముస్తాబాద్ సిబ్బంది ఓ ఎం సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పేద ప్రజల కోసం పనిచే స్తున్న సిపిఐకి విరివిగా విరాళాలు ఇవ్వండి...గుంటి వేణు



**ముస్తాబాద్ ఏప్రిల్ 03 (జనం సాక్షి)**భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల పోతుగల్ గ్రామంలో గుంటి వేణు ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరంతరం పేద ప్రజల హక్కుల కోసం సమాజంలో దోపిడీ,పీడనలేని వ్యవస్థ అయినా సోషలిజం లక్ష్యంగా కమ్యూనిస్టు పార్టీ అనేక పోరాటాలను నిర్మిస్తున్నది.అనుబంధ సంఘాల ద్వారా వివిధ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను నడుపుతున్నది.నేడు సమాజంలో పాలకవర్గాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాల్లో పాల్గొనాలని ఆకాంక్ష అనేకమందిలో ఉన్నప్పటికిని తమ వృత్తిరీత్యా వ్యక్తిగత పనుల అవసరాల రిత్యా సమయాన్ని కేటాయించలేకపోవచ్చు కానీ కమ్యూనిస్టు పార్టీ చేస్తున్నటువంటి మహత్తరమైన రాజకీయ పోరాటంలో ఆర్థికంగా సహకరించి ప్రజా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడం కోసం ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.ఏప్రిల్ 1 నుండి 10 వ తారీకు వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం కోసం ప్రజల వద్దకు సిపిఐ పార్టీ కార్యకర్తలు నాయకులు వస్తున్న సందర్భంగా అన్ని రకాలుగా చేయూతను అందించి పటిష్టమైన పార్టీ నిర్మాణం కోసం ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా వెలకట్టలేని త్యాగాలతో ఏర్పడిన కమ్యూనిస్టు పార్టీ అనేకనిర్బంధాలను దాటుకుంటూ ప్రజల కేంద్రంగా ఉద్యమాన్ని నిర్వహించింది.దేశ స్వాతంత్ర పోరాటం నుంచి మొదలుకొని మహత్తరమైన తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రజా రాశులను ఏకం చేసి పాలకవర్గాల మెడలు పంచింది.భూ సంస్కరణ చట్టం , ఈఎస్ఐ ,పీఎఫ్ ,సమాచార హక్కు చట్టం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వయోజనులకు ఓటు హక్కు కోసం అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించింది.కేంద్రంలో ఉన్న ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించకుండా మతవిద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయంగా లబ్ధి పొందుతున్నది.ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం కోసం సిపిఐ పార్టీ ఉద్యమ ప్రజాక్షేత్రంలో ముందున్నది. ఈ పార్టీకి ప్రజల నుంచి విశేషమైన ఆదరణ ఉన్నది.ఉద్యమాన్ని బలోపేతం చేయడం కోసం ప్రజల దగ్గరికి వెళ్లి ఆర్థికంగా సహకరించమని కోరినప్పుడు వారి నుంచి విశేషమైన స్పందన వస్తున్నది. అని భవిష్యత్తులో ప్రజల మద్దతుతో మరిన్ని త్యాగాలతో కూడిన పోరాటాలకు సిద్ధపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు అలవేణి భూదన్న, మిద్దె నర్సన్న, ఎలగందుల దేవేందర్, రామయ్య ,వెంకటేష్ ,గుణవేణి, కనకయ్య, ప్రశాంత్ కిషన్ ,ఎల్లం, పాల్గొన్నారు.

## కమిషన్ పెంపు పై మీసేవ ఆపరేటర్‌ల హర్షం

### కొత్త సిటిజన్ చార్టర్ అమలు




**నిజామాబాద్ సిటీ ఏప్రిల్ 03:(జనం సాక్షి )**నిజామాబాద్ జిల్లా లో మీ సేవ ఆపరేటర్లకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది .కమిషన్ పెంపుతో పాటు కొత్త సిటిజన్ చార్టర్‌ను అమల్లోకి తీసుకొచ్చింది.ఈ మేరకు జిల్లా మీ సేవ యూనియన్ల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు.నిజామాబాద్ జిల్లాలోని మీ సేవ ఆపరేటర్లకు సంబంధించిన రెండు యూనియన్లు టీఎంఓసిఏ, ఏఎంసిఓఏ గత సంవత్సరం 2025 లో జేఏసీగా ఏర్పడ్డాయి.గత పది సంవత్సరాలుగా జిల్లా యూనియన్ సభ్యులు కలిసి కమిషన్ పెంపు కోసం కమిషనర్,ఐటీ సెక్రటరీ మరియు ప్రభుత్వానికి పలు మార్లు విన్నవించారు.ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను గుర్తించి,మీ సేవ సేవలపై కమిషన్‌ను పెంచుతూ నిర్ణయం తీసుకుంది.ఈ సందర్భంగా కమిషన్ పెంపుకు సహకరించిన జిల్లా పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,అలాగే మీ సేవ కమిషనర్ రవి కిరణ్‌లకు జిల్లా యూనియన్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పెరిగిన కమిషన్ ఏప్రిల్ 1, 2026 నుంచి అమల్లోకి వచ్చింది. అదే రోజు నుంచి కొత్త సిటిజన్ చార్టర్ కూడా అమలులోకి వచ్చింది.ఏప్రిల్ 3,2026 రాత్రి 8 గంటల నుంచి ఏప్రిల్ 5,2026 ఉదయం 8 గంటల వరకు సాంకేతిక కారణాల వల్ల సేవల్లో అంతరాయం ఉండవచ్చని,ప్రజలు గమనించి సహకరించాలని యూనియన్ నాయకులు కోరారు.ప్రభుత్వం మా సమస్యలను గుర్తించి కమిషన్ పెంచడం సంతోషకరం. భవిష్యత్తులో కూడా మా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా మీ సేవ నాయకులు ఏ ఎం సి ఓ ఏ జిల్లా అధ్యక్షుడు చందుపట్ల శ్రీనివాస్, టి ఎం ఓ ఏ జిల్లా అధ్యక్షుడు కే లక్ష్మీనారాయణ, పెద్దోళ్ళ కిషోర్, ధర్మానందం, జివిఆర్, విశ్వనాథ్, సంతోష్, మహమ్మద్ నజీర్ పల్లికొండ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సాలూర మండలంలో దొడ్డి కొమురయ్య జయంతి



**బోధన్, ఏప్రిల్ 3 ( జనంసాక్షి ) :** నిజామాబాద్ జిల్లా సాలూర మండల కేంద్రంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో దొడ్డి కొమురయ్య 99వ జయంతిని ఘనంగా నిర్వహించారు. దొడ్డి కొమరయ్య (కురుమ )తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు తెలంగాణ తొలి అమరుడు, నిజం దొరల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా బానిస సంకెళ్ల నుండి విముక్తి కల్పించిన మహోన్నత వ్యక్తి, బడుగు బలహీన వర్గాల రైతాంగ పోరాటయోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాలూర సర్పంచ్ సొక్కశీ లావణ్య రవి, మందర్న సర్పంచ్ రావుబా గంగాధర్, ఫతేపూర్ సర్పంచ్ నూర్ అహ్మద్, ఖాజాపూర్ సర్పంచ్ చింతం నాగయ్య, సాలూర, బోధన్ మండలాల కురుమ సంఘం అధ్యక్షులు మేడి రవి, సహకార సంఘం నాయకులు దేవరావు, ఖాజాపూర్ ఉప సర్పంచ్ చిద్రపు శ్రీనివాస్, గ్రామ పెద్దలు ఇల్తెపు గంగారం, సాలెన్ సంజీవ్, సాంబాజి, శెట్టిగొండ, రాకెల్వార్ రమేష్, దేవేందర్, భూమయ్య, సురేష్, సాయికుమార్, శ్రీనివాస్, సిద్దు గోండ, పీరుగొండ, సాయిగొండ, మల్లేష్, సాయిలు, రాజు, పోశెట్టి, కురుమ కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## సంబోజు శేఖర్ మృతి పత్రికా రంగానికి తీరని లోటు

చొప్పదండి ,ఏప్రిల్ 4 (జనం సాక్షి ):



చొప్పదండి కి చెందిన సీనియర్ పాత్రికేయులు సంభోజి శేఖర్ మృతి పత్రిక రంగానికి తీరనిలోటు అని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంగ్రాఘ్భంతి వ్యక్తం చేశారు. పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు సంబోధి శేఖర్ గుండెపోటుతో మృతి చెందగా ఆయన మృతదేహానికి ఎమ్మెల్యే పూలమాలవేసి నివాళులు అర్పించారు. సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి 20వేల ఆర్థిక సహాయం అందజేసి మృతుని కుటుంబ సభ్యులను ప్రభుత్వపరంగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. సంబోధి శేఖర్ మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ పూలమాలవేసి నివాళులర్పించగా ,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించి 25 వేల ఆర్థిక సహాయం అందజేశారు .చొప్పదండి మండల ట్రస్మా నాయకులు శేఖర్ కుటుంబ సభ్యులకు 50 వేల ఆర్థిక సహాయం అందజేశారు. జర్నలిస్టు టీయూడబ్ల్యూజే ఐజేయూ కరీంనగర్ జిల్లా అధ్యక్ష లు గాండ్ల శ్రీనివాస్ యూనియన్ పక్షాన తక్షణ సహాయం గా 10 వేల రూపాయలు అందజేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పత్రికా రంగంతోపాటు తెలుగు ఉపాధ్యాయుడిగా 30 ఏళ్లకు పైగా విధులు నిర్వహించి ఎందరో విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దిన శేఖర్ మృతదేహానికి వివిధ ప్రాంతాల నుండి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు వచ్చి పూలమాలవేసి నివాళులర్పించారు. సాయంత్రం నిర్వహించిన అంత్యక్రియలో భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొనడంతో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి.

## పెద్దాపూర్ లక్ష్మీ నరసింహ స్వామి వారి జాతరలో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు

పెద్దపల్లి,ఏప్రిల్ 03(జనంసాక్షి) :



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని శ్రీ. యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి జాతర మహోత్సవం సందర్భంగా ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు నరసింహ స్వామి వారి దేవాలయంలో స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే విజయరమణ రావు కి పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చెర్మన్ కొమ్మ పోచాలు,జూలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు,బొజ్జ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ సర్పంచ్ గొల్లేముక్కాల రజిని రవీందర్ రెడ్డి సర్పంచ్ తోగారు శ్రీనివాస్, దండే వెంకటేష్, పెంట కిషోర్,కందుకూరు అంజయ్య, జక్కని శెంకరయ్య,పలు గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,భక్తులు,గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక ఆన్ లైన్ ద్వారానే అనుమతి పొందండి ఎమ్మార్వో మహేందర్ కుమార్

పిట్లం మార్చి 03 (జనంసాక్షి):



పిట్లం మండల కేంద్రంతో పాటు గ్రామాలలోనూ ఇసుక కావలసిన వాళ్లు ఆన్ లైన్ ద్వారా అనుమతి పొందాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రభుత్వ సూచనల మేరకు ఈ నెల 1వ తేదీ నుంచి "మన ఇసుక వాహనం"ఆన్ లైన్ విధానం ద్వారా ఇసుక సరఫరాను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆన్ లైన్ విధానంలో కాకుండా అక్రమంగా ఇసుక రవాణా జరిగినచో కఠినమైన చర్యలు తీసుకొనబడును, అని హెచ్చరించారు.

## ఇందుర్తి వాగులో ఇసుక మాఫియాపై పోలీసుల పంజా!

**ఇందుర్తి వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టుకున్న పోలీసులు**

**ట్రాక్టర్లను సీజ్ చేసి,ముగ్గురుపై కేసు నమోదు**



చిగురుమామిడి ఏప్రిల్ 03 (జనంసాక్షి):

మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇందుర్తి వాగు నుండి సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఇసుక రవాణా చేయుచున్న ట్రాక్టర్ నెంబర్ టీజీ 02 ం 1190అనే నంబర్ గల ట్రాక్టర్ యొక్క డ్రైవర్ అయినా గాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జెల్ల మహేందర్ పై,టిఎస్02 యుఐడి 9326డ్రైవర్ ఇందుర్తి గ్రామానికి చెందిన బుర్కి సందీప్,యజమాని ముక్కెర అనిల్ అనువారిని పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు చిగురుమామిడి ఎస్సై డి.పృథ్వీధర్ గౌడ్ తెలిపారు.

## బొమ్మెన గ్రామంలో 144 సెక్షన్ అమలు

కథలాపూర్, ఏప్రిల్ 2(జనం సాక్షి)

కథలాపూర్ మండలంలోని బొమ్మన గ్రామంలో 144 సెక్షన్ అమలు చేయడం జరిగింది 144 సెక్షన్ ఉత్తర్వులు జారీ చేసిన మెజిస్ట్రేట్ అండ్ తహసిల్దార్ కథలాపూర్ శాంతి భద్రతలకు భంగం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు మండలంలోని మొట్టమొదటిసారిగా బొమ్మన గ్రామంలో 144 సెక్షన్ అమలు చేయడం మన కథలాపూర్ మండలం లో ఇదే మొదటిసారి అని ప్రజలు తెలియజేశారు.



## అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించిన కిషన్ రెడ్డి

ముత్తారం ఏప్రిల్ 03(జనంసాక్షి)

ముత్తారం మండలం ఓడేడ్ గ్రామానికి చెందిన కూన దేవేందర్, పొలం కిరణ్,ఐలపురం విష్ణుమాచారి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు బాధపడుతున్నారని విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి శుక్రవారం వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించి వారిని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తమకు మెరుగైన వైద్యం అందించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. బాధపడుతున్న వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల జిల్లా ఉపాధ్యక్షులు గా ఆరగొండ సంతోష్



వీణవంక ఏప్రిల్ 3 (జనంసాక్షి)

వీణవంక తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఆరగొండ సంతోష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ ఎన్నికకు రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.వీణవంక మండలంలోని కిష్టంపేట గ్రామానికి చెందిన ఆరగొండ సంతోష్ ను ఎన్నుకోవడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తనదైన శైలిని ప్రదర్శించినందుకుగాను గుర్తించి తనకు ఈ పదవి అందించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల శంకర్,పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్,స్టేట్ కార్యదర్శి నీల నాగరాజు,లు నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఉద్యమ కారులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## భక్త జన సంద్రమైన కొండగట్టు

**చల్లంగా చూడు మల్లొస్తాం అంజన్న**

నుంచి అధిక సంఖ్యలో దీక్ష స్వాములు భక్తులు కొండపైకి చేరుకొని రాత్రి సమయాల్లోనూ మరియు తెల్లవారుజాము నుంచే వేల సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.

**చలువ పందిళ్లు ప్రసాదాలు సరిపడక ఇబ్బందులు**

ఉత్సవాలకు ఆలయం వెనుక భాగం భక్తులు బయటకు వెళ్లే మార్గం కొబ్బరికాయలు కొట్టే ప్రాంతంలో చల్వ పందిళ్లు వేయకపోవడంతో ఎండవేడికి భక్తులు తీవ్ర ఇబ్బంది పడ్డారు.అంజన్న లడ్డు ప్రసాదాన్ని పవిత్రంగా భావించే భక్తులు స్వామివారిని దర్శించుకున్నాక ప్రసాదాలను ఇంటికి తీసుకువెళ్లాలని గంటల తరబడి ప్రసాదాల కోసం క్యూలైన్లో వేచి ఉన్న ప్రసాదాలు దొరకక ఇబ్బంది పడ్డారు.ఓ భక్తుడు సిబ్బందిని ప్రశ్నించగా దురుసుగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశాడు ఆలయ అధికారులు పూర్తిస్థాయిలో భక్తులకు సరిపడా ప్రసాదాలను అందుబాటు లో ఉంచలేదని పలువురు భక్తులు ఆరోపించారు.



## ఈ నెల 5న సూపర్ స్పెషాలిటి వైద్య శిబిరం

**ఏజియం పర్సనల్ పీ. అరవింద్ రావు**

యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 03 (జనంసాక్షి):

సింగరేణి సంస్థ ఈనెల 5న ఆదివారం ఉదయం 10గం.ల నుండి సాయంత్రం 4 గం.ల వరకు సూపర్ స్పెషలిస్ట్లు వైద్యసేవలందించడం జరుగుతుందని ఏజీఎం (ప) పీ. అరవింద్‌రావు తెలిపారు. హైదరాబాదులోని నిఖిల్ హాస్పిటల్ నుండి సింగరేణి రామగుండం ఏరియా ఆసుపత్రిలో కార్డియాలజిస్ట్, న్యూరాలజిస్ట్ సూపర్ స్పెషలిస్ట్లు వైద్యసేవలం దించడం జరుగుతుందన్నారు. ఛీఫ్ మెడికల్ ఆఫీసర్ చొరవతో ఈ వైద్య సేవలకు



అదనంగా డెక్కన్ ఆస్పత్రుల నుండి, న్యూరాల జిస్ట్, యూరాలజిస్ట్, నెఫ్రాలజిస్ట్, గ్యాస్ట్రో ఎంట్ర లాజిస్ట్ సూపర్ స్పెషాలిటి వైద్యసేవలందించ డానికి రానున్నరని తెలిపారు. సంస్థలోని అధికారు లు, ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు, సిపిఆర్ఎం ఎస్ మెడికల్ కార్డ్ కలిగిన వారు ముందస్తుగా పేర్లు నమోదు చేసుకొని పైన పేర్కొన్న వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఘనంగా రథోత్సవం



**జనం సాక్షి రాయికల్ :**
రాయికల్ మండలంలోని తాట్లవాయి గ్రామ పరిధిలో ఉన్న అటవీ ప్రాంతంలోని గుట్టపై ఉన్న చారిత్రక రామాలయంలో నిన్న అర్ధరాత్రి నుంచి శుక్రవారం భక్తులు స్వామి వారి దర్శనం చేసుకున్నారు.తాట్లవాయి రామాలయం గుట్ట క్రింద జరిగే రథోత్సవం ఘనంగా నిర్వహించారు బ్రాహ్మణోత్తముల వేదమంత్రాల సాక్షిగా శ్రీరాముడు సీతాదేవి లక్ష్మణుడు ఆంజనేయ ఉత్సవ విగ్రహాలను అశ్వా శావా పై భక్తులు భజనలతో ఆలయ నుండి తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి రథం పై శ్రీరాముల వారి సకుటుంబ ఉత్సవ విగ్రహాలను అలంకరించి ఆలయ ప్రాంగణం చుట్టూ రథోత్సవం నిర్వహించగా భక్తులు తాట్లవాయి రామస్వామి గోవిందా అనే నామస్మరణతో రథోత్సవం ఘనంగా నిర్వహించారు.జగిత్యాల, నిర్మల్, కరీంనగర్ మంచిర్యాల్ తదితర ప్రాంతాల నుండి భక్తులు తరలి వచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల మల్లేశం,ఉప సర్పంచ్ మారుపాకనారాయణ, పండితులు శ్యామ్ సుందర్ ఆచార్యులు ,రంగా ఆచార్యులు ధృవ చార్యులు , మురళి ఆచార్యులు, మనోహర ఆచార్యులు, మదన్మోహన్ ఆచార్యులు మరియు మాజీ సర్పంచ్ కొసరి మహేష్ పాలకవర్గం రాజోళ్ళ లాహిరి మహిపాల్,చుక్క పెద్దులు యమశ్రీ వేంకటి సురేష్,గంగాధర్ తదితర గ్రామల ప్రజా ప్రతినిధులు ,వేలాది భక్తులు పాల్గొన్నారు.



# మాదిగ హక్కుల దండోరా గంభీరావుపేట మండల కమిటీ నియామకం



**గంభీరావుపేట ఏప్రిల్ 03 (జనంసాక్షి):**
మాదిగ హక్కుల దండోరా గంభీరావుపేట మండల అధ్యక్షునిగా గ్యార శంకర్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా భరత్ కుమార్ మాదిగ ను నియమించినట్లు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూడెల్లి ప్రవీణ్ కుమార్ తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ కుమార్ మాదిగ ఆదేశాల మేరకు ఈ నియామకాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాదిగ జాతి అభ్యున్నతి కోసం నాయకులు కృషి చేయాలని, జాతిని బలోపేతం చేసే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుండి సంస్థను బలోపేతం చేసి ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పని చేయాలని సూచించారు. మండల కమిటీ నియామక పత్రాలను ధర్మపురి లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ కుమార్ మాదిగ, రామకృష్ణ మాదిగ, జాతీయ సమన్వయ కర్త అందెలా భవన్ రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రోజా రాణి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూడెల్లి ప్రవీణ్ కుమార్, మోతే శ్రీకాంత్, అజ్మీరా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భాషిత పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**ఆర్మూర్,ఏప్రిల్ 3(జనంసాక్షి):**
గ్రాడ్యుయేషన్ వేడుకతో చిన్నారి విద్యార్థులలో ఎంతో ఉత్సాహం,ఆనందాన్ని నింపుతాయని శ్రీ భాషిత పాఠశాల యాజమాన్యం, కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ అన్నారు.శ్రీ భాషిత పాఠశాల ఆధ్వర్యంలో గురువారం రోజు క్షత్రియ ఫంక్షన్ హాల్ లో పిపి త్రీ (యూకేజీ) ఐదవ తరగతి విద్యార్థులకు ఘనంగా గ్రాడ్యుయేషన్ డే ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గోనెలహరి, 29వ వార్డు కౌన్సిలర్ బత్తాసె తిరుమల సుమన్, 23వ వార్డు కౌన్సిలర్ అన్నారపు నాగరాజు, మూడవ వార్డు కౌన్సిలర్ యాదాద్రి కవితా భాస్కర్ హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి కార్య క్రమాల వల్ల చిన్న వయసులోనే క్రమశిక్షణ, విద్య పట్ల ఆసక్తి మరియు సృజనాత్మకత, నిర్మాణాత్మక, విమర్శనాత్మక, పరిశోధనాత్మక ఉన్నత స్థాయి నైపుణ్యాలను పెంపొందించడానికి ఉపయోగకర మని అన్నారు. శ్రీ భాషిత పాఠశాల విద్యా ప్రమాణాలు, విద్యార్థుల ప్రతిభ,విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాఠశాల అందిస్తున్న విద్య ఎంతో ప్రశం సనీయం అని తెలిపారు.భవిష్యత్తులో విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగి సమాజానికి సేవ చేయా లని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు, గౌరవ అతిథులు, పాఠశాల కరస్పాం డెంట్, ప్రిన్సిపల్స్, కోర్ కమిటీ మెంబర్స్, తల్లి దండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు పెట్టిస్తామంటే ఎవరు నమ్మద్దు

## డాక్టర్ కే శ్రీధర్. (సూపరిండెంట్)




**పెద్దపల్లి,ఏప్రిల్ఏ 03(జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లాలో గల తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఉద్యోగాలు ఇప్పిస్తామని, పెండింగ్ బిల్లులు క్లియర్ చేయిస్తామని చెప్పే ఏజెంట్ల ను నమ్మి మోసపోవద్దని పెద్దపల్లి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ తెలిపారు.ఏ బిల్లులు జిల్లా స్థాయిలో మంజూరు కావు అనే విషయాన్ని గమనించాలి. ఎవరికో డబ్బులు ఇచ్చి మోసపోవద్దని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా నిరుద్యోగులు ప్రభుత్వ ఆసుపత్రులలో ఎవరైనా ఉద్యోగాలు పెట్టిస్తామంటే నమ్మవద్దు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు వారధి సొసైటీ ద్వారానే జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆధ్వర్యంలో భర్తీ చేయడం జరుగుతుంది. ఇట్టి విషయంలో ఉద్యోగ ఆశావహులు పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో గల వారధి ఆఫీసు లో రిజిస్ట్రేషన్ చేసుకోగలరు. ఏవైనా ఉద్యోగ అవకాశాలు వుంటే వారికి ఇన్ఫర్మేషన్ అందచేయ బడుతుంది. అదే విధంగా పెద్దపల్లి జిల్లా ప్రజలకు అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పించడానికి మా వైద్యులు మరియు మా మిగతా సిబ్బంది ఎల్లవేళల అందుబాటులో ఉంటారు అని ఆసుపత్రి సూపరింటెండెంట్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రజా పాలన పేరుతో ప్రభుత్వ నిధులు దుర్వినియోగం..

## సిపిఎం పార్టీ జమ్మికుంట పట్టణ కార్యదర్శి దండిగారి సతీష్..



**జమ్మికుంట, ఏప్రిల్ 3 (జనం సాక్షి):**
జమ్మికుంట పట్టణానికి సంబంధించిన 30 వార్డులో పారదర్శకంగా వార్డు సభలు నిర్వహించలేదని ప్రజా పాలన పేరుతో ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేయడం తప్పితే ప్రజలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించడం లేదని మొక్కుబడి కార్యక్రమంగా నిర్వ హించారని సిపిఎం పట్టణ కార్యదర్శి సతీష్ అన్నారు. ఈ సందర్భంగా దిండిగారి సతీష్ మాట్లాడుతూ పట్టణంలోని అనేక సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని, ఏ యే వార్డులలో ఏ సమస్యలు ఉన్నాయో వార్డు సభల సందర్భంగా గుర్తించి వాటిని పరిష్కరించేందుకు ఆ వార్డులో ఉన్న ప్రజలను భాగస్వామ్యం చేయాలని అన్నారు.అలా కాకుండా 99 రోజుల ప్రణాళిక అంటూ మొక్కుబడి కార్యక్రమంగా ఒకే పార్టీకి సంబంధించిన కార్యకర్తలు లేదా ఆయా వార్డుల కౌన్సిలర్ల కనుసన్నలలో మాత్రమే వార్డు సభలు నిర్వహించారన్నారు.అలాగే ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తీసుకున్నటువంటి కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ఆ పార్టీకి సంబంధించిన మున్సిపల్ చైర్మన్ కానీ, కౌన్సిలర్లు కానీ అంతగా పట్టింపు లేనట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు.జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో డ్రైనేజీ సమస్యలు,కోతుల బెడద, ప్రధాన గాంధీ చౌరస్తా, మోత్కుల గూడెం చౌరస్తాలో ట్రాఫిక్ సమస్యలు, ఎండాకాలం వస్తున్న సందర్భంలో నీటి ఎద్దడి వంటి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు.లేనిపక్షంలో స్థానికంగా ఉన్న సమస్యలపై పరిష్కారం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా ప్రజల్ని సమీకరించి ఆందోళన పోరాటాల దిగుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు వడ్డూరి కిషోర్,గడ్డం శోభన్ తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## సర్పంచ్ సుజాత శ్రవణ్ దేశాయ్

పిట్లం మార్చి 03(జనం సాక్షి)
పిట్లం మండల పరిధి లోని కంభాపూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శుక్రవారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ సుజాత శ్రవణ్ దేశాయ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తుందని తెలిపారు.ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం విక్రయించాలనీ ఆమె సూచించారు. దళారులను ఆశ్రయించి రైతులు మోసపోవద్దని సూచించారు .రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం గ్రామ గ్రామాన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్, ఐకెపి సిబ్బంది, రైతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.




## ఆర్కిడ్స్ హై స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 3 (జనంసాక్షి)**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్కిడ్స్ హై స్కూల్‌లో యూ కె జి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శుక్రవారం ఎంతో వైభవంగా, ఆనందోత్సాహాలతో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో వందలాది మంది చిన్నారులు, తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని వేడుకను మరింత విజయవంతం చేశారు.కార్యక్రమం ఆత్మీయ స్వాగతంతో ప్రారంభమై, చిన్నారుల అందమైన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్నారులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ అందరినీ అలరించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మరియు ప్రిన్సిపాల్. గోవర్ధన్ రెడ్డి సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది అవసరమని, విద్యతో పాటు విలువలూ ఎంతో ముఖ్యమని తెలియజేశారు. అనంతరం ఆయన యూకేజీ విద్యార్థులకు కన్వొకేషన్ సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డైరెక్టర్ ఎం. సదాశివ రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ ఎం. భూలక్ష్మి,డైరెక్టర్ వసంత పాల్గొని విద్యార్థులను అభినందించారు.పిల్లలను ప్రేమతో, ఓర్పుతో తీర్చిదిద్దిన ఉపాధ్యాయుల సేవలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రశంసించారు. తల్లిదండ్రులు కూడా పాఠశాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, తమ పిల్లలకు మంచి విద్యా వాతావరణం కల్పిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఆనందభరిత వాతావరణంలో ముగిశాయి. చిన్నారుల విద్యా జీవితంలో ఇది ఒక కొత్త ఆరంభంగా నిలిచింది. ఆర్కిడ్స్ హై స్కూల్ విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోందన్నారు.







## సత్యం రెడ్డిని పరామర్శించిన డాక్టర్ రఘు

**మల్లాపూర్, ఏప్రిల్03(జనంసాక్షి)**

మండలం లోని ముత్యంపేట గ్రామానికి చెందిన నాయకులు వాకిటి సత్యం రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై గాయాలపాలు కాగా బుధవారం నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు పరామర్శించారు. ఈ సందర్భంగా వారి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఆయన వెంట నాయకులు రేండ్ల రాజన్న, సుతారి సత్యం, నల్ల వెంకటేష్ తదితరులున్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాది నివారణ టీకాలు తప్పక వేయించాలి



**నిజామాబాద్ సిటీ ఏప్రిల్ 03(జనంసాక్షి)**

పశువులకు సంవత్సరంలో రెండు దఫాలు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని పశువైద్య అధికారి డాక్టర్ బాబురావు కాందరే తెలిపారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని 10వ డివిజన్ నాగారం లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు వేయడం జరిగింది. ముందుగా ఆయన పాడి రైతులకు పశువుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు, పశువులకు గాలికుంటు వ్యాధి సోకితే జ్వరం సొంగ,నోటిలో పుల్లు అవ్వడం,బలహీన పడటం, గిట్టలు మెత్తబడటం తదితర లక్షణాలు ఉంటాయని, మేతను మేయలేవని, వెంటనే రైతులు గ్రహించి గాలికుంటు వ్యాది నివారణ టీకాలు వేయించాలని కోరారు.ఈ కార్యక్రమం లో పాడిరైతు చంద్రకళ రైతులకు పలు సూచనలు చేశారు.పశువైద్య సిబ్బంది వి ఎల్ ఓ శశిరేఖ, వి ఎల్ ఓ డి. పోచయ్య, జావిద్, అశ్రఫ్, గంగారాం, పాడిరైతులు తదితరులు పాల్గొన్నారు.



## బ్రహ్మోత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ

**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 3 (జనంసాక్షి)**

కొత్తపెల్లి మండలం బద్దిపల్లి గ్రామంలోని శ్రీ అలర్ మేల్ మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవ వేడుకల సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపా కటాక్షాలు పొందాలని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కోరారు.శుక్రవారం రోజున ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌ను ఆలయ కమిటీ బాధ్యులు ఆయన నివాసంలో కలిసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ నెల 25వ తేదీ నుండి 27వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్దిపల్లి సర్పంచ్ తాండ్ర శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ పోరెడ్డి నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోలు దాసరి శరత్, కోశాధికారి మిట్ట కమలాకర్, ముఖ్య సలహాదారు ఉప్పు రాజశేఖర్, వైస్ చైర్మన్ తాండ్ర సుధాకర్ తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోరాట స్ఫూర్తి కి ప్రతీక దొడ్డి కొమరయ్య



**ముస్తాబాద్ ఏప్రిల్ 03( జనంసాక్షి)**

ముస్తాబాద్ మండల కేంద్రంలోని దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన మండల కురుమ ,యాదవ సంఘం అధ్యక్షులు రాగం నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తికి ప్రతీక దొడ్డు కొమరయ్య ఇవాళ నిరు పేదలు కడుపునిండా అన్నం తింటుంటే దొడ్డి కొమరయ్య దే కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కురుమ యాదవ సంఘం అధ్యక్షులు చెవుల మల్లేష్ యాదవ్, కోడె రాజు, దోరగాళ్ల బాలయ్య, చెవుల బాలెళు ్ళ, బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఎద్దేండి నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీలు గజ్జల రాజు, గుండెల్లీ శ్రీనివాస్ గౌడ్, ముస్తాబాద్ ఉప సర్పంచ్ తాళ్ల విజయ్ రెడ్డి, పోతుగల్ ఉపసర్పంచ్ కోల కృష్ణ గౌడ్, వార్డు సభ్యులు రంజాన్ నరేష్, భాను, అరుట్ల మహేష్, బండి శ్రీకాంత్, ఈ కార్యక్రమం లో కుల బాంధవులు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా నివాళులు

**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 3 ( జనంసాక్షి)**

తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య స్ఫూర్తి ఇప్పటికీ ప్రేరణగా నిలుస్తోందన్నారు.పేదల భూములను కాపాడేందుకు అప్పట్లో భూస్వాములపై పోరాటం జరిగినట్లే, నేటికీ పేదల హక్కుల కోసం పోరాటం అవసరమని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో కవితక్క పేదల పక్షాన పోరాడుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు, మహిళా విభాగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు వీడుకోలు సహజం

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 03 (జనంసాక్షి ):**



పై తరగతులకు పై చదువుల నిమిత్తం కళాశాలను విడిపోతున్న విద్యార్థులకు వీడ్కోలు సహజమని కాకతీయ కళాశాల చైర్ పర్సన్ విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో కాకతీయ మహిళా ఇంజనీరింగ్ కళాశాల (కిట్స్) నాలుగో సంవత్సరం విద్యార్థినులకు వీడ్కోలు వేడుకలను మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థినులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగగా, విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన కళాశాల చైర్పర్సన్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలకు ఉన్నత విద్య ద్వారా ఉజ్వల భవిష్యత్తు ఏర్పడుతుందని తెలిపారు. విద్యార్థినులు ధైర్యంగా ముందుకు సాగుతూ తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. సమాజంలో మహిళల పాత్ర రోజురోజుకు పెరుగుతోందని, ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ రజనీకాంత్ మాట్లాడుతూ ఆధునిక కాలంలో ఏఐ టెక్నాలజీ ప్రాముఖ్యత పెరిగిందని,విద్యార్థినులు కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకుని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఉద్యోగాలు సాధించాలని కోరారు.నిజామాబాద్ జిల్లాకు మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆయన సూచించారు.కాకతీయ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సెల్వకుమార్ రాజా మాట్లాడుతూ విద్యార్థినుల భవిష్యత్తు ఉద్యోగ అవకాశాలను దృష్టిలో ఉంచుకుని వివిధ రంగాల్లో ప్రత్యేక శిక్షణ అందించామని తెలిపారు.సాఫ్ట్ స్కిల్స్, టెక్నికల్ ట్రైనింగ్, ప్లేస్‌మెంట్‌కు సంబంధించిన మార్గదర్శక కార్యక్రమాలు నిర్వహించామని, అందరూ మంచి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.సహ విద్యార్థుల అనుభవాలను పంచుకుంటూ భావోద్వేగపూరితంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జె.సాయారెడ్డి, ఎస్టేట్ మేనేజర్ నాగేశ్వర్ రావు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## కాకతీయ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా వీడ్కోలు వేడుకలు

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడిగా మెరుగు చందర్

## పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయం ప్రారంభం



**పెద్దపల్లి,ఏప్రిల్ 03 (జనంసాక్షి) :** పెద్దపల్లిలో శుక్రవారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా కార్యాలయాన్ని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రజిని కుమార్ ప్రారంభించారు. జిల్లా అధ్యక్షుడిగా మెరుగు చందర్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం వర్కింగ్ ప్రెసిడెంట్ రజిని కుమార్ మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు, లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు పార్టీని విస్తరించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. జిల్లా అధ్యక్షుడు చందర్ మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కృషి చేస్తానని తెలిపారు. కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజల సమస్యలను ముందుకు తీసుకెళ్లి పార్టీని మరింత బలపరచడమే తన ప్రాధాన్యమని చెప్పారు. పెద్దపల్లిలో టీఆర్‌పీ కార్యాలయం ప్రారంభం కేవలం ఓ కార్యక్రమం మాత్రమే కాకుండా ప్రాంతీయ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు సంకేతంగా కనిపిస్తోందన్నారు. స్థానికంగా కొత్త నాయకత్వాన్ని ముందుకు తెచ్చే ప్రయత్నం ద్వారా పార్టీ తన విస్తరణ వ్యూహాన్ని అమలు చేస్తోందని స్పష్టమవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట కార్యదశి అఖిల్ భాష, సంజీవ్, జాషువా,శివదాసు రమేష్,నరేష్, మెరుగు సతీష్,ఎర్రం సతీష్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల కోసం పోరాడితే అక్రమ కేసుల

## - జాన్ వెస్లీ (సిపిఐఎం) రాష్ట్ర కార్యదర్శి

**పెద్దపల్లి,ఏప్రిల్ఏ 03(జనంసాక్షి) :** ఇటీవల రాఘవాపూర్ గ్రామ స్మశాన వాటిక కొరకు పోరాడి అక్రమ కేసులో భాగంగా జైలుకు వెళ్లి వచ్చిన సిపిఎం నాయకులు కల్లెపల్లి అశోక్, కుమ్మరి నవీన్ ను పెద్దపల్లిలో వారిని కలిసి పోరాటస్ఫూర్తిని తెలియజేసిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ అనంతరం మాట్లాడుతూ రాఘవాపూర్ గ్రామంలో ఐదు రోజులు స్మశాన వాటికలో నిర్మిస్తున్న సోలార్ ప్రాజెక్టును వేరొక చోట నిర్మించుకోవాలని శాంతియుతంగా ప్రజల కోసం న్యాయమైన పోరాటం చేస్తున్న సిపిఎం నాయకులను ముందస్తు అని చెప్పి అక్రమ కేసులు పెట్టి జైలుకు తరలించడం సరైనది కాదని అన్నారు.సిపిఎం నాయకులు కేసులకు జైలకు భయపడి ప్రజల పక్షాన పోరాటం ఆపే పరిస్థితులు ఉండవని తప్పుడు కేసులు పెడితే భవిష్యత్తులో ప్రజా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.భవిష్యత్తులో ప్రజల కోసం నిరంతరం సమస్యలపై పోరాడడానికి సిపిఎం నాయకులు ఎప్పుడు ముందుంటారని అట్లాగే జైలుకు వెళ్లి వచ్చిన నాయకులకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తెలిపారు ఈ కార్యక్రమం లో సిపిఐ ఎం రాష్ట్ర నాయకులు భూపాల్ బండ రవికుమార్,శోభన్,ముత్యం రావు పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకున్న చిరువ్యాపారి హాఫిజిల్లాఖాన్



**యైటింక్లయిన్ కాలనీ ఏఫ్రిల్ 03 (జనంసాక్షి) :** పట్టణములోని రెగ్జిన్ బ్యాగులు కుట్టే క్రమంలో తోటపల్లి యాదగిరిరావు రమాదేవిలు వారి బ్యాగును రిపేరు కోసం ఇచ్చారని తెలిపారు. వారి బ్యాగును కుట్టే సమయంలో అందులో సుమారు ఐదు తులాల బంగారు నెక్లెస్ దొరికింది. హాఫిజిల్లాఖాన్ వెంటనే సంబంధిత యాదగిరిరావుకి ఫోన్ చేసి పలువురి సమక్షంలో వారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనను శుక్రవారం స్థానిక అబ్దుల్ కలాం స్టేడియంలో వాకర్స్ మరియు యోగ అధ్యక్షుడు రేషవేని కేశవులు, ఉపాధ్యక్షులు పున్నం సంపత్, సభ్యులందరి సమక్షంలో యాదగిరి రావు ఖాన్‌ను శాలువాతో సత్కరించి చిరుకానుక అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వాకర్స్ సభ్యులందరూ ఖాన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి చంద్రయ్య, సారయ్య, తిరుపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వ కళ్యాణం మ్యాట్రిమోనీ సేవలు ప్రారంభం



సుల్తానాబాద్,ఏప్రిల్ 03(జనంసాక్షి) : విశ్వబ్రాహ్మణుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన "విశ్వకళ్యాణం మ్యాట్రిమోనీ" సేవలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఘనంగా ప్రారంభించారు. సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామంలోని మహమ్మాయి దేవాలయంలో అమ్మవారి బ్రహ్మోత్సవాలు జరిగాయి. చివరిరోజు జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు, స్థానిక ప్రజలు, విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ, ఆధునిక డిజిటల్ యుగంలో సంప్రదాయాలను కాపాడుతూ, సమాజానికి ఉపయోగపడే విధంగా ఈ మ్యాట్రిమోనీ ప్లాట్‌ఫాం రూపుదిద్దుకుందని తెలిపారు. విశ్వబ్రాహ్మణ యువతకు సరైన జీవిత భాగస్వాములను సులభంగా కనుగొనేందుకు ఇది ఒక వేదికగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. డిజిటల్ విధానంలో ప్రారంభమైన "విశ్వకళ్యాణం మ్యాట్రిమోనీ" ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న విశ్వబ్రాహ్మణుల మధ్య అనుసంధానం మరింత బలోపేతం అవుతుందని, సమాజ ఐక్యతకు ఇది దోహదం చేస్తుందని ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమం విశ్వబ్రాహ్మణ సమాజంలో కొత్త ఆశలను నింపడంతో పాటు, సాంకేతికతను వినియోగించి సామాజిక సేవలను మరింత విస్తరించే దిశగా ఒక మంచి ముందడుగుగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్ రావు, సుల్తానాబాద్, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్లు బిరుదు రాధాకృష్ణ, నూగిల్ల మల్లయ్య, చిన్నకల్వల, చిన్నబోంకురు సర్పంచులు ఏరుకోండ స్రవంతి రమేశ్, అబ్బోజు కవిత బ్రహ్మాచారి మాట్రిమోనీ నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు సింగరేణి కార్మికుడైన పుట్టనారాయణ 48వ వర్ధంతి

**యైటింక్లయిన్ కాలనీ ఏఫ్రిల్ 03 (జనంసాక్షి):** ఈ నెల 5న సింగరేణి కార్మికుడైన పుట్టనారాయణ 48వ వర్ధంతిని నిర్వహిస్తున్నట్లు పుట్ట రాజన్న తెలిపారు. శుక్రవారం ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గోదావరిఖనిలోని స్నేహసాహిత గ్రంథాలయం, మార్కండేయకాలనినందు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పుట్టనారాయణ ఆర్జీ-1, జిడికె 6 ఇంక్లయిన్‌నందు కోల్‌ఫిల్లర్‌గా పని చేసేవారని తెలిపారు. 1978నాడు హైదరాబాదులో మహిళా సంఘం నాయకురాలు రమీజాబీ జంటను పోలీసులు బలవంతంగా తీసుకవెళ్లి ఆమెను బలవంతం చేసి తన భర్తను చంపినారని తెలిసినది. ఈ సంఘటనంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన నిరసన, బందులో నా అన్నగారైన పుట్ట రాజన్న మొదటి షిఫ్ట్ ఆనంతరం గోదావరిఖనిలోని సూపర్ బజార్‌కు వస్తున్న నేపథ్యంలో పోలీసులు జరిగిపి కాల్పుల్లో మృతి చెందాడని తెలిపారు. దీంతో మా కుటుంబం వీధిన పడిందన్నారు. ప్రభుత్వం పోలీస్‌శాఖ తప్పిదంగా భావించిన ఆనాటి ఉమ్మడి ప్రభుత్వం నష్టపరిహారం, సింగరేణిలో కుటుంబానికి ఉద్యోగం అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటికి 41సం.రాలు గడిచినప్పటికి నేటి వరకు ఎలాంటి న్యాయం జరుగలేదన్నారు. ఇట్టి విషయంపై ఎంపీ, మంత్రులకు, ఎమ్మెల్యేలకు, జిల్లా కలెక్టర్స్‌కి, సింగరేణి అధికారులకు




అనేక లెటర్లు సమర్పించడం జరిగిందని, కానీ ఇప్పటి వరకు ఎలాంటి న్యాయం జరుగలేదన్నారు. ఇప్పటికైనా తగిన న్యాయం చేసి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. అలాగే ఈ నెల 5న స్వర్గీయ పుట్ట నారాయణ వర్ధంతి సభను గోదావరిఖనిలో నిర్వహిస్తున్నట్లు ప్రజలు, కళాకారులు, కార్మిక నాయకులు, కార్మికులు పాల్గొనాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో రంగిశెట్టి వెంకన్న, బుర్ర మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.